**పత్రికాప్రకటన** **కాకినాడ, అక్టోబర్ 21, 2019.**

ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజాపరిషత్, కాకినాడ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి వారసులు 8 మందికి జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ నియమకాలు పొందిన వారందరూ క్రమ శిక్షణతో పని చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పధకాలను ప్రజలకు అందజేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ నియమకాలు పొందిన ప్రతీ ఒక్కరూ వారికి ఇచ్చిన లక్ష్యాలలో ప్రగతి సాధించాలని, ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పని చేయాలని, ఎవరైనా అలా చేసినట్లు తన దృష్టికి వస్తే వెంటనే విధుల నుండి తొలగించడం జరుగుతుందని కలక్టరు ఆదేశించారు.

నియామకాలు పొందిన వారిలో ఎ.రవిప్రసాద్ ను జూనియర్ అసిస్టెంట్ గా తాళ్ళరేవు యం.పి.పి. కార్యాలయంలో, బి.సుధీర్ ను జూనియర్ అసిస్టెంట్ గా కాకినాడ జడ్.పి.పి. కార్యాలయంలో, గుమ్మిడి నాగేద్రవర్మను జూనియర్ అసిస్టెంటుగా గొల్లవిల్లి జడ్.పి.హైస్కూల్ లో, మట్టపర్తి సీతా దేవిని జూనియర్ అసిసెంట్ గా బత్తెలంక జడ్.పి.హెచ్.స్కూల్ లో, వై.కృష్ణ చైతన్యను జూనియర్ అసిస్టెంటుగా ఎస్.అన్నవరం జడ్.పి.హైస్కూల్ లో నియమించడం జరిగింది. అలాగే వంగల రఘురామ్ చంద్ర భరత్ ను జూనియర్ అసిస్టెంటుగా కాకినాడ పిఆర్ఐ సబ్ డివిజన్ లో, చిన్నం రాజేష్ ఆఫీస్ సబార్డినేట్ గా అల్లవరం జడ్.పి.హైస్కూల్ లో, డి.విజయ భవానీ ని ఆఫీస్ సబార్డినేట్ గా రంపచోడవరం యం.పి.పి. కార్యాలయంలో నియమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ యం.జ్యోతి పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )